

AP Non Resident Telugu Society

## E - Magazine May 2026 Edition

# MSME Growth Summit 2026



NRT

AP Non Resident Telugu Society

## Andhra Pradesh Non - Resident Telugu Society

(An Entity of Govt of AP)

## » విషయ సూచిక

**విషయం** **పేజి నెం.**

» యువత ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలి 3

» మోదీకి స్వీడన్ దేశ అత్యున్నత పౌర పురస్కారం 5

» దేశ వ్యాప్తంగా ఓటరు జాబితా నవీకరణ 7

» ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రాల్లో మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్లు 11

» ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాభివృద్ధికి వేగం 12

» నాలుగు లక్షల మంది యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ 13

» విజ్ఞాన్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ 14

» రాజధాని- అమరావతి అమరావతిని ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం 15

» ప్రవాసాంధ్ర వైభవం - విజయనగరం వీధుల నుంచి నక్షత్రాల దాకా — గురు శంకర్ అద్భుత ప్రస్థానం 17

» APNRT వార్తలు

మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC) APNRT సొసైటీ 24/7 హెల్ప్‌లైన్ — మే 2026 అప్డేట్ 19

» ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం 22

» ఆంధ్రప్రదేశ్ పర్యాటకం - అరకు వ్యాలీ — ఆంధ్ర ఊటీ అందాల లోయ 23

» విదేశీ చట్టాలు-శిక్షలు - కువైట్ దేశంలోని ముఖ్య చట్టాలు 24

» ఆంధ్ర సాహిత్యం - ఆదికవి నన్నయ్య — తెలుగు సాహిత్యానికి ఆద్యుడు 25

» పండుగలు విశేషాలు - బక్రీద్ — త్యాగం మరియు భక్తికి ప్రతీక 27

» ప్రత్యేక వ్యాసం - ఆంధ్రప్రదేశ్‌వాసులకు ఆపద్బాంధవిగా ఢిల్లీలోని ఏపీ భవన్ 28

» ప్రవాస భారతీయ అకాడమిక్ మరియు సైంటిఫిక్ సంపర్క్ (PRABHASS) 31

» మేధో మథనం - ఆలోచనా శక్తి 32

» సమస్య-పరిష్కారం - AP NRI Cell సత్వర స్పందనతో న్యాయం దిశగా అడుగులు 34

» మన వంటలు - ఆంధ్ర ఆవకాయ 35



info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# యువత ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలి

## MSME Growth Summit 2026లో సీఎం చంద్రబాబు నాయుడు




ఉద్యోగాల కోసం ఎదురుచూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి రాష్ట్ర యువత ఎదగాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో మే 25, 2026న నిర్వహించిన "One Family – One Entrepreneur MSME Growth Summit 2026" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో కనీసం ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 38 కొత్త MSME పార్కులకు సీఎం వర్చువల్గా శంకుస్థాపన చేశారు. ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ పార్కుల ద్వారా చిన్న పరిశ్రమలకు భూమి, మౌలిక వసతులు, విద్యుత్, శిక్షణ మరియు మార్కెటింగ్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అలాగే MSME రంగాన్ని డిజిటల్ యుగానికి అనుగుణంగా తీర్చిదిద్దేందుకు Amazon, Meta,




Zoho వంటి ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. చిన్న వ్యాపారాలు ఆన్లైన్ మార్కెట్ ద్వారా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు చేరుకునేలా ప్రత్యేక ఈ-కామర్స్ శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. యువత మరియు మహిళలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తూ




స్టార్టప్లకు సీడ్ ఫండ్ సాయం ,తక్కువ వడ్డీ రుణాలు , డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ,స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక సబ్సిడీలుఅందించనున్నట్లు సీఎం తెలిపారు.

రాష్ట్రాన్ని "Manufacturing & Innovation Hub"గా తీర్చిదిద్దే దిశగా MSME రంగం కీలక పాత్ర పోషిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు ఏర్పడి స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సదస్సు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం , యువతకు స్వయం ఉపాధి అవకాశాలు ,మహిళా సాధికారత ,చిన్న పరిశ్రమల విస్తరణ , రాష్ట్ర ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సు లో ఎంఎస్ఎంఈ (MSME), ఎస్ఈఆర్పీ (SERP), ఎన్ఆర్ఐ సాధికారత & సంబంధాల శాఖల మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా యువ పారిశ్రామికవేత్తలు, మహిళా వ్యాపారులు, స్టార్టప్ ప్రతినిధులు, పరిశ్రమల నిపుణులు భారీగా హాజరయ్యారు

### “రాయల్ ఆర్డర్ ఆఫ్ ది పోలార్ స్టార్ – డిగ్రీ కమాండర్ గ్రాండ్ క్రాస్

# మోదీకి స్వీడన్ దేశ అత్యున్నత పౌర పురస్కారం

## స్వీడన్ పర్యటనతో భారత్-యూరప్ సంబంధాలకు కొత్త దిశ



భారత ప్రధాని నరేంద్ర మోదీకి స్వీడన్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన “రాయల్ ఆర్డర్ ఆఫ్ ది పోలార్ స్టార్ – డిగ్రీ కమాండర్ గ్రాండ్ క్రాస్”ను ప్రదానం చేసింది. ఈ గౌరవం ద్వారా భారత్–స్వీడన్ సంబంధాలు మరింత బలోపేతమౌతాయని ఇరు దేశాల ప్రధాన మంత్రులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ అందించిన సేవలను స్వీడన్ ప్రభుత్వం




ప్రశంసించింది. వివరాల్లోకి వెళితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2026 మే నెల మధ్యలో రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం స్వీడన్లోని గోథెన్బర్గ్ నగరానికి వెళ్లారు. విమానాశ్రయంలో స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టర్సన్ స్వయంగా ప్రధాని మోదీకి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రధాని మోదీ ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం స్వీడన్ గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే, స్వీడన్కు చెందిన ఆధునిక గ్రిపెన్ యుద్ధ విమానాలు భద్రతా ఎస్కార్టుగా వెంట వచ్చి ప్రత్యేక గౌరవాన్ని తెలియజేశాయి. ఈ దృశ్యం పర్యటనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పర్యటన భారత్, స్వీడన్ మరియు యూరోపియన్ యూనియన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలకంగా మారింది.

## కీలక రంగాల్లో ద్వైపాక్షిక ఒప్పందాలు

ఈ సందర్భంగా ఇరు దేశాల నాయకులు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. ముఖ్యంగా హరిత శక్తి మరియు గ్రీన్ ట్రాన్సిషన్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI),అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలు,రక్షణ సహకారం,స్టార్టప్ మరియు ఆవిష్కరణ వ్యవస్థలు వంటి రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించేందుకు అంగీకరించారు.

అంతరిక్ష రంగంలో కొత్త భాగస్వామ్యం :భారతదేశం చేపడుతున్న వీనస్ ఆర్బిటర్ మిషన్లో అధికారిక భాగస్వామిగా చేరేందుకు స్వీడన్ అంగీకరించింది.ఈ మిషన్కు అవసరమైన ఆధునిక శాస్త్రీయ పరికరాలను అందించేందుకు కూడా స్వీడన్ ముందుకు రావడం అంతరిక్ష రంగంలో ఇరు దేశాల సహకారానికి కొత్త ఊపునిచ్చింది.


గోథెన్బర్గ్లో నిర్వహించిన బహిరంగ కార్యక్రమంలో స్థానిక భారతీయ సమాజం ప్రధాని మోదీకి అత్యంత ఉత్సాహభరిత స్వాగతం పలికింది. భారత జెండాలు, నినాదాలతో ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రధానికి తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.ఈ పర్యటన ద్వారా భారత్–స్వీడన్ సంబంధాలు మాత్రమే కాకుండా, యూరప్తో భారత వ్యూహాత్మక మరియు సాంకేతిక భాగస్వామ్యానికి కూడా మరింత బలమైన పునాది ఏర్పడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో భారత ఖ్యాతిని మరింత ఇనుమడింప చేసింది.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# SIR – ప్రత్యేక ఓటర్ల జాబితా తయారీ

» ప్రత్యేక కార్యాచరణ ప్రకటించిన భారత ఎన్నికల సంఘం

» Special Intensive Revision (SIR)




15/ 6/ 26 నుండి 14/7/26 ఎన్నికల కమీషన్ ఆంధ్రప్రదేశ్ లో ఈ ప్రక్రియను ప్రకటించింది. దీని ప్రకారం జూన్ 15 నుండి జూలై 14 వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లు (బి ఎల్ ఓ ) ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలు (రెండు కాపీలు) అందచేస్తారు. అవసరమైతే మూడుసార్లు వరకు ఆ ఇంటికి వెళ్లి పత్రాలు ఇవ్వాలి.

- ఎన్యూమరేషన్ ఫారంలో 2026 ఓటర్ల జాబితాలోని ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి వారి ఓటు వివరాలు ముద్రించి ఇవ్వబడుతుంది.
- దీనితో పాటు ఆ ఓటరు 2002 ఓటర్ల జాబితాలో కూడా ఉన్నట్లు నిర్ధారణ అయితే (మ్యాపింగ్) ఆ వివరాలు కూడా అందులో వివరంగా తెలియచేస్తూ అందచేస్తారు.
- ఏదైనా ఓటరు పేరు 2002 ఓటర్ల జాబితాలో నమోదు అయినట్లు నిర్ధారణ కానపుడు ఆయన బంధువులు, తల్లి/తండ్రి సహాయంతో మ్యాపింగ్ చేసుకోవాలి.




- ఎన్యూమరేషన్ ఫారంలో 2002 జాబితాలోని ఓటరు లేదా అతని బంధువుల పేర్లను ఎన్నికల సంఘం మ్యాపింగ్ చేయని సందర్భంలో ఓటరు బి ఎల్ ఓ సహకారంతో వాటిని సేకరించి వివరాలు నింపాలి.
- ప్రతి ఓటరు తన ఆధార్/పుట్టినతేది/ మొబైల్ నెంబర్ మరియు తన తల్లి/తండ్రి అలాగే భార్య/భర్త పేరు వారి ఓటరు కార్డ్ నెంబర్ (ఎపిక్ నెంబర్) ఫారంలో నమోదు చేయాలి.
- ఎన్యూమరేషన్ దిగువన విధిగా ఓటరు సంతకం చేసి తానూ ఏ ఇతర దేశ పౌరుడిని కాదని తనకు వేరే నియోజకవర్గం లో ఓటు లేదని ఇది తప్పయితే శిక్షకు అర్హుడనని అంగీకరిస్తూ ఈ సంతకం చేయాలి.
- ఇంటివద్ద లేని సభ్యుల తరపున ఆ కుటుంబసభ్యులు ఎన్యూమరేషన్ ఫారం పై సంతకం చేయవచ్చును.
- ఈ దశలో ఏరకమైన పత్రాలు (ఆధార్ మరియు ఇతర సర్టిఫికెట్లు) జత చేయవలసిన అవసరం లేదు.
- వివరాలు నింపిన ఎన్యూమరేషన్ పత్రాలను విధిగా బి ఎల్ ఓ గారికి గడువు తేదీలలోగా (14/7/26) అందచేసి ఒక కాపీ పై ఆయన సంతకం తీసుకుని తమ వద్ద ఉంచాలి.
- ఆన్లైన్ లో కూడా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించే అవకాశం ఉంది.
- పార్టీలు నియమించిన బి ఎల్ ఎ లు కూడా రోజుకు 50 పత్రాలను బి ఎల్ ఓ లకు సమర్పించవచ్చు.

### ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన (జూలై 2026)

- అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలు రిజిస్ట్రేషన్ అధికారి (ఆర్ డి ఓ) గారు ఈ ఎన్యూమరేషన్ పత్రాలను అన్నిటినీ పొందుపరిచి జూలై 21 తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటిస్తారు.



- ఎన్యూమరేషన్ ఫారములు తిరిగి ఇచ్చిన వారి పేర్లు మాత్రమే ఇందులో పొందుపరుస్తారు. ఎన్యూమరేషన్ ఫారం తీసుకోకపోయినా, తిరిగి ఇవ్వకపోయినా ముసాయిదా జాబితా లో వారి పేర్లు ఉండవు.
- ఎన్యూమరేషన్ ఫారాలు బి ఎల్ ఎ ల ద్వారా లేదా కుటుంబసభ్యుల ద్వారా బి ఎల్ ఓ గారికి అందచేసి రెండవ కాపీపై సంతకం తీసుకుని ఆధారంగా ఉంచుకోవాలి.
- ఎన్యూమరేషన్ ఫారం నిర్ణీత సమయంలో ఇవ్వని వారు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం 6 లో దరఖాస్తు ను కొత్తగా ప్రవేశపెట్టిన డిక్లరేషన్ తో సహా బి ఎల్ ఓ గారికి అందచేయాలి. లేదా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి.
- ముసాయిదా ఓటరు జాబితాలో నమోదు కానీ ఓటర్ల జాబితాను కారణాలతో సహా బి ఎల్ ఓ /ఈ ఆర్ ఓ గార్లు నోటీసు బోర్డు లో ఉంచాలి. అలాగే పార్టీలకు/బి ఎల్ ఎ లకు అందచేయాలి.
- 2026 ఓటర్ల జాబితాలో ఉండి ముసాయిదా జాబితాలో పేర్లు లేకపోవడానికి కారణాలను ఇరుగుపొరుగు వారి ద్వారా బి ఎల్ ఓ గారు సేకరించి ప్రకటించాలి. మరణించినవారు (DEAD), శాశ్వతంగా వలసపోయినవారు (SHIFTED),నివాసంలో లేని వారు (ABSENT), రెండుసార్లు నమోదు అయినవారు (DOUBLE ENTRY)

### అభ్యంతరాలు, క్లెయిమ్ లు స్వీకరణ (జూలై 21-ఆగష్టు 20)

- ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించిన తరువాత దానిలో పొందుపరిచిన ఓటర్లపై క్లెయిమ్ లను, అభ్యంతరాలను ఈ సమయంలో దాఖలు చేయవచ్చును.
- అభ్యంతరాలను ఫారం–7 ద్వారా దరఖాస్తు చేయాలి.
- వచ్చిన అభ్యంతరములు/క్లెయిమ్ ల జాబితా పార్టీలకు/ బి ఎల్ ఎ లకు అందచేయడం, నోటీసు బోర్డు / వెబ్ సైట్ లో ప్రచురించడం తప్పనిసరిగా అధికారులు చేయాలి.

**నోటీసులు జారీ/ అభ్యంతరాలు లేదా క్లెయిమ్ ల పరిష్కారం (జూలై 21 నుండి సెప్టెంబర్ 18 వరకు)**

- ఎన్యూమరేషన్ ఫారాలు, అభ్యంతరాలు, క్లెయిమ్ లు పరిశీలించి పరిష్కరించడానికి ఈ సమయం కేటాయించబడినది.
- ఎన్యూమరేషన్ ఫారంలో పొందుపరిచిన విషయాలపై అనుమానాలు ఉన్న సందర్భాలలో ఆ ఓటర్లకు నోటీసు లు ఇచ్చి వారి సంజాయిషీ మరియు సంబంధిత పత్రాలను సేకరించి నిర్ణయాలు తీసుకొనవలసిన బాధ్యత అధికారులపై ఉంది.
- ఎన్యూమరేషన్ ఫారం ఇచ్చి డ్రాఫ్ట్ (ముసాయిదా) ఓటర్ల జాబితాలో చేర్చిన ఏ పేరును తొలగించాలని అనుకున్నా అధికారులు తప్పనిసరిగా ఆ ఓటరుకు నోటీసు ఇచ్చి విచారణ జరిపి కారణాలను వివరిస్తూ వ్రాతపూర్వకంగా ఆదేశాలు జారీ చేసి ఆ పత్రాలను అప్ లోడ్ చేయాలి.
- ఈ విషయంలో ఆర్ డి ఓ నిర్ణయంపై జిల్లా అధికారికి, ఆపై రాష్ట్ర ఎన్నికల అధికారికి అప్పీలు చేసుకునే హక్కు ఓటరుకు ఉన్నది.
- నోటీసు పొందిన వారు తమ అర్హతకు ఆధారంగా సమర్పించడానికి 12 రకాల పత్రాలలో ఏదైనా సమర్పించవచ్చు. (స్వంత సంతకంతో)
- 1. ఆధార్ కార్డు
  2. మెట్రిక్/10 వ తరగతి సర్టిఫికేట్
  3. ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డ్
  4. కుల ధృవీకరణ సర్టిఫికేట్
  5. పాస్ పోర్ట్ కాపీ
  6. అధికారులు ఇచ్చిన బర్త్ సర్టిఫికేట్
  7. భూమి/ఇల్లు జారీ పత్రం (ప్రభుత్వంచే)
  8. ప్రభుత్వం జారీ చేసిన పెన్షన్ పత్రం
  9. కుటుంబ రిజిస్ట్రేషన్ కాపీ
  10. శాశ్వత నివాస సర్టిఫికేట్
  11. జాతీయ పౌర రిజిస్ట్రేషన్
  12. అటవీ హక్కుల చట్టం క్రింద సర్టిఫికేట్



- **నోటీసు అందినవారు**
- 01/07/1987 ముందు జన్మిస్తే స్వంత సర్టిఫికేట్ (పై లిస్టు లో ఏదైనా) సమర్పించి తమ పుట్టినతేది, స్థలం ధృవపరచాలి.
- 01/07/1987 మరియు 02/12/2004 మధ్య జన్మిస్తే తమ సర్టిఫికేట్ల తో పాటు తల్లి లేదా తండ్రి ఎవరైనా ఒకరి సర్టిఫికేట్లు కూడా జతపరచాలి.
- 02/12/2004 తరువాత జన్మించిన వారు తమ సర్టిఫికేట్ల తోపాటు తల్లి/తండ్రి ఇద్దరి సర్టిఫికేట్లు సమర్పించాలి.

## తుది ఓటర్ల జాబితా ప్రకటన (సెప్టెంబర్ 22)

- ఎన్యూమరేషన్ ఫారాలు, అభ్యంతరాలు, క్లెయిమ్ లు పరిష్కరించి తుది ఓటర్ల జాబితాను 22/9/2026న అధికారులు ప్రకటిస్తారు.
- ఓటర్ల నమోదులో అశ్రద్ధ వహించి ఓటుహక్కు కోల్పోయిన వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. ప్రజాస్వామ్యంలో ఇది ప్రాథమిక హక్కు. ప్రతి ఓటరు తమ కుటుంబసభ్యుల ఓటు నమోదుకు తగిన జాగ్రత్త తీసుకోవాలి.

**మరింత సమాచారం కోసం https://voters.eci.gov.in/ ను సందర్శించండి.**

AP Non Resident Telugu Society

# ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రాల్లో మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్లు - రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు

వలస కార్మికులు మరియు ప్రవాస తెలుగువారు (ఎన్ఆర్టీలు) ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్లు (Migration Management Centers – MMCs) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం G.O.RT. No.1072ను మే 27న విడుదల చేసింది. ప్రవాసులు, వలస కార్మికులకు అవసరమైన సామాజిక, ఆర్థిక, న్యాయ పరమైన సేవలను అందించడం, వారి సమస్యలకు ఒకే వేదికపై పరిష్కారం కల్పించడం ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటికే జిల్లా కలెక్టరేట్లలో ఎన్ఆర్టీలకు సంబంధించిన క్రిమినల్, సివిల్, వైవాహిక వివాదాలు, మోసాలు మరియు ఇతర ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్లను ఇకపై మైగ్రేషన్ మేనేజ్మెంట్ సెంటర్లుగా కూడా నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టరేట్లోని ఎంఆర్ఓ స్థాయి అధికారి ప్రత్యేక అధికారి (ఎన్ఆర్టీ వ్యవహారాలు)గా, పోలీస్ శాఖ నుంచి సబ్ ఇన్స్పెక్టర్ లేదా సర్కిల్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ప్రత్యేక పోలీసు అధికారిగా ఈ కేంద్రాల ద్వారా సేవలందిస్తారు. ఈ కేంద్రాలు జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) సమన్వయంతో పనిచేయనున్నాయి. రాష్ట్రంలో సమగ్ర మైగ్రేషన్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటుకు ఐటీ మరియు కమ్యూనికేషన్స్ శాఖలతో సమన్వయం చేసేందుకు ఏపీఎన్ఆర్టీఎస్కు బాధ్యతలు అప్పగించారు. ఈ నిర్ణయంతో విదేశాల్లో నివసిస్తున్న తెలుగువారు, వలస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం మరింత వేగవంతం కానుంది. ఈ జీవో జారీ చేయడం ద్వారా ప్రవాసాంధ్రుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి మరోసారి వెల్లడైంది.

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

GAD – APNRTS- Establishment of Migration Management Centers to address the Non – Resident Telugu (NRT) issues - Orders – Issued.

GENERAL ADMINISTRATION (POLITICAL.C) DEPARTMENT

G.O.RT.No. 1072 Dated: 27-05-2026

Read the following:-

1. G.O.Ms.No.155, G.A. (Poll.C) Department, dt: 01.11.2017
2. G.O.Rt.No.658, G.A. (Poll.C) Department, dt: 07.04.2025.

&&&

ORDER:

In the G.O 1st read above, Government have evolved Andhra Pradesh Migrants Welfare and Development Policy with an aim to alleviate problems faced by migrants, to provide social, economic and legal services to migrants workers, to create an institutional mechanism in the state to cater the needs of prospective and current migrants as well as returning migrants.

2. In the G.O 2nd read above, orders were issued for establishing Special Cells in District Collectorates to resolve the grievances pertains to Criminal cases, Civil cases, Matrimonial disputes and Fraud with an objective of establishing a single-window system to address grievances, build trust between NRTs and the State administration thereby encouraging investments in the state. The Special Cell will operate within the District Collectorates premises with an MRO cadre Officer as Special Officer (NRT affairs) and a Sub-Inspector/Circle Inspector as Special Police Officer (NRT affairs).

3. In order to resolve all types of the grievances of the Migrants, Government have decided to establish Migration Management Centers in the District Collectorates. The Migration Management Protocol Centers shall function in coordination with District Collectorate, AP NRT Society.

4. The Special Cells established in the District Collectorates with MRO Cadre Officer and SI/CI in the Office of the Special Branch of District und Superintendent of Police shall also function as Migration Management Center in the District.

5. The Chief Executive Officer, AP Non-Resident Telugu Society, all the District Collectors and the Superintendents of Police/Commissioners of Police shall take further necessary action, accordingly.

6. The Chief Executive Officer, AP Non-Resident Telugu Society will also coordinate with IT & C department and ensure that there is an integrated Migration Management Center.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

J.SYAMALA RAO
PRINCIPAL SECRETARY TO GOVERNMENT (POLITICAL)

To
The Chief Executive Officer,
AP Non-Resident Telugu Society, Tadepalli.
All the District Collectors in the State.
All the Superintendents of Police in the State.
All the Commissioners of Police in the State.

(P.T.O)

# ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాభివృద్ధికి వేగం

» భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు - ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి




2026 మే నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువత సాధికారత, ఉపాధి కల్పన, డిజిటల్ పరివర్తన లక్ష్యాలతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేసింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (APSSDC) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలు భారీ స్థాయి శిక్షణ కార్యక్రమాలు, పరిశ్రమలతో భాగస్వామ్యాలు, ఉపాధి ఆధారిత ప్రత్యేక ప్రాజెక్టులు ప్రారంభించబడ్డాయి.ఉద్యోగ విపణిలో మారుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు, యువత భవిష్యత్ అవకాశాలకు సిద్ధమయ్యేలా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ముఖ్యంగా డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి రంగాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాలు అందించి, రాష్ట్రాన్ని నైపుణ్య ఆధారిత ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి కొనసాగిస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలకూ మార్గం సుగమం అవుతోంది.

# నాలుగు లక్షల మంది యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ

## » ఒరాకిల్ - ఏపీఎస్ఎస్‌డీసీ భాగస్వామ్యంతో భారీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం

MEDIABRIEF




2026 మే నెలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి రంగంలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలోని సుమారు నాలుగు లక్షల మంది యువతకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (APSSDC) మరియు ఒరాకిల్ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది. ఈ ఒప్పందం మానవ వనరుల అభివృద్ధి (HRD), సమాచార సాంకేతిక శాఖ (IT) మంత్రి నారా లోకేష్ సమక్షంలో జరిగింది. మూడు సంవత్సరాలపాటు కొనసాగనున్న ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఒరాకిల్ యూనివర్సిటీకి చెందిన "MyLearn" డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌ను ఉచితంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. దీని ద్వారా పరిశ్రమలకు అవసరమైన ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను యువత అభ్యసించే అవకాశం కలుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యర్థులకు 24 గంటల పాటు ఆన్‌లైన్ శిక్షణ, ప్రత్యేక లెర్నింగ్ పాథ్‌లు, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు అందించబడనున్నాయి. ముఖ్యంగా Oracle Cloud Essentials,OCI Foundations, AI Foundations, Cloud Security Professional వంటి కోర్సుల్లో శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, క్లౌడ్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్న కీలక రంగాల్లో యువతకు ప్రాయోగిక పరిజ్ఞానం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.అదనంగా మహిళలు, వెనుకబడిన వర్గాల యువత కూడా సమాన అవకాశాలు పొందేలా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# విజ్ఞాన్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్

## ఆర్థిక విద్య, పెట్టుబడి అవగాహనపై ప్రత్యేక శిక్షణ

2026 మే నెలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి రంగంలో మరో ముఖ్యమైన ముందడుగు పడింది. గుంటూరు జిల్లాలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేయనున్నట్లు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (NSE) ప్రకటించింది. ఎన్ఎస్ఈ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ ఆశిష్ కుమార్ చౌహాన్ మాట్లాడుతూ, ముంబైలోని ఎన్ఎస్ఈ నిపుణులు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ట్రేడింగ్, ఫైనాన్షియల్ మార్కెట్లు, ఇన్వెస్ట్మెంట్స్, ఈక్విటీ రీసెర్చ్ వంటి రంగాల్లో విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ ఇవ్వనున్నారు.




### మహిళలు, గ్రామీణ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు

స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలు, రైతు కుటుంబాల యువత సాధికారత కోసం అమరావతిలో ఉచిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి మార్గాలు, ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది.ఈ కార్యక్రమాల కింద నిర్వహిస్తున్న శిక్షణల్లో ముఖ్యంగా టైలరింగ్ మరియు ఫ్యాషన్ నైపుణ్యాలు, ఎలక్ట్రీషియన్ శిక్షణ, సర్వేయింగ్ మరియు సాంకేతిక విద్య, కంప్యూటర్ లిటరసీ,డిజిటల్ స్కిల్స్ డెవలప్మెంట్ వంటి కోర్సులు ఉన్నాయి.

ప్రారంభ దశలోనే 200 మందికి పైగా అభ్యర్థులు నమోదు చేసుకోవడం ఉపాధి ఆధారిత శిక్షణ కార్యక్రమాలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని ప్రతిబింబిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు నైపుణ్య అవకాశాలను విస్తరించి సమగ్ర అభివృద్ధిని సాధించాలనే ప్రభుత్వ దృష్టిలో భాగంగానే ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రాబోయే నెలల్లో ఈ కార్యక్రమాలను మరింత విస్తరించి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో మరింత మంది యువత, మహిళలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# అమరావతిని ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ని ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయిడు గారి నాయకత్వంలో అమరావతిని రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కేంద్రంగా, పెట్టుబడులకు ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.ప్రస్తుతం అమరావతిలో రూ.51,000 కోట్లకు పైగా విలువైన మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయి. సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు పరిసర ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నివాస సముదాయాలు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, విద్యుత్ లైన్లు, తాగునీటి పైపులైన్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. అమరావతిలో సుమారు 350 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, 1,500 కిలోమీటర్ల లేఅవుట్ రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. విజయవాడ – గుంటూరు – అమరావతి మధ్య కనెక్టివిటీ మెరుగుపరచేందుకు కీలక రహదారి ప్రాజెక్టులు చేపట్టారు.

గుంటూరు – తాడికొండ – తుళ్లూరు రోడ్డును పునర్నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందిరాష్ట్ర ప్రభుత్వం అమరావతిని "Economic Growth Engine"గా అభివృద్ధి






చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ఐకానిక్ భవనాలు, ఆధునిక టవర్స్, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అడ్మినిస్ట్రేటివ్ కాంప్లెక్స్‌లు నిర్మించబడుతున్నాయి. APCRDA సమావేశంలో సచివాలయ టవర్స్, అసెంబ్లీ భవనం, Quantum Valley Twin Towers వంటి ప్రాజెక్టులకు భారీ



నిధులు మంజూరు చేశారు. అమరావతిలో భవిష్యత్ టెక్నాలజీ నగర నిర్మాణానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. "World Quantum Valley" ప్రాజెక్ట్ ద్వారా AI, Quantum Computing, Data Centers, Innovation Ecosystem అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో BITS Pilani వంటి ప్రముఖ విద్యాసంస్థలు కూడా అమరావతిలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేస్తున్నాయి. కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం, అవుటర్ రింగ్ రోడ్ (ORR), ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే కనెక్టివిటీ వంటి కీలక ప్రాజెక్టులు కూడా అమరావతి అభివృద్ధిలో భాగంగా ముందుకు సాగుతున్నాయి. ORR ప్రాజెక్ట్ కోసం భూసేకరణ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుందిఅమరావతికి ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌లో వేల కోట్ల రూపాయల కేటాయింపులు జరగడం, NAB-FID వంటి సంస్థల నుంచి భారీ ఆర్థిక మద్దతు లభించడం వల్ల పనులు మరింత వేగం పుంజుకున్నాయి. ప్రభుత్వం అమరావతిని కేవలం పరిపాలనా కేంద్రంగా కాకుండా పెట్టుబడులు, ఉపాధి, విద్య, టెక్నాలజీ, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రబిందువుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# విజయనగరం వీధుల నుంచి నక్షత్రాల దాకా – గురు శంకర్ అద్భుత ప్రస్థానం



ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న పట్టణమైన విజయనగరంలో పెరిగిన గురు శంకర్ దుప్పాడకు చిన్నప్పటి నుంచే విజ్ఞానం, సాంకేతికత, అంతరిక్ష రహస్యాలపై ఎంతో ఆసక్తి ఉండేది.చిన్న పట్టణాల నుంచి వచ్చిన చాలా మంది విద్యార్థుల మాదిరిగానే ఆయనకూ పెద్ద కలలు ఉండేవి. కానీ ఆ కలల దారిలో అవకాశాలు తక్కువ, వనరులు పరిమితం. అంతరిక్ష పరిశోధనల వంటి అత్యాధునిక రంగాలు తనకు చాలా దూరంగా ఉన్నట్లే అనిపించేవి.అయితే ఆయన వద్ద ఉన్న అసలు బలం ఆసక్తి, పట్టుదల, కష్టపడి పనిచేస్తే ప్రపంచంలో ఎక్కడికైనా చేరగలననే నమ్మకం.ఏళ్ల తర్వాత అదే విజయనగరం విద్యార్థి ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక అంతరిక్ష ప్రొపల్షన్ టెక్నాలజీల్లో ఒకదానిపై పనిచేస్తున్నారు.

ప్రస్తుతం గురు శంకర్ అమెరికాలోని జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ అప్లైడ్ సైన్స్‌లో పీహెచ్‌డీ పరిశోధకుడిగా ఉన్నారు. అక్కడ ఆయన ఒక విశేష విజయాన్ని సాధించారు. ఆయన రూపొందించి నిర్మించిన “మైక్రో క్యాథోడ్ ఆర్క్ త్రస్టర్” అనే సూక్ష్మ అంతరిక్ష ప్రొపల్షన్ వ్యవస్థ 15 మిలియన్లకుపైగా పల్సెస్‌తో విజయవంతంగా పనిచేసింది. ఈ తరహా వ్యవస్థల్లో ఇది ప్రపంచంలోనే అత్యంత దీర్ఘకాలం పనిచేసిన వాటిలో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్లాస్మా ప్రొపల్షన్ మరియు చిన్న ఉపగ్రహాల సాంకేతిక రంగంలో ఇది ఒక కీలక మైలురాయిగా భావిస్తున్నారు. “మైక్రో క్యాథోడ్ ఆర్క్ త్రస్టర్” అనే పదం సాధారణ ప్రజలకు క్లిష్టంగా అనిపించవచ్చు. కానీ దాని వెనుక ఉన్న సాంకేతికత

ఎంతో ఆసక్తికరమైనది.ఈ సూక్ష్మ ప్రొపల్షన్ వ్యవస్థలు “ప్లాస్మా” అనే పదార్థ స్థితిని ఉపయోగించి ఉపగ్రహాలు, అంతరిక్ష నౌకలకు ముందుకు నడిచే శక్తిని అందిస్తాయి.ప్లాస్మాను పదార్థం యొక్క నాలుగో స్థితిగా పిలుస్తారు.ఈ వ్యవస్థలు పరిమాణంలో చాలా చిన్నవైనా, తమ సైజ్‌కు మించిన శక్తిని ఉత్పత్తి చేయగలవు. భవిష్యత్ అంతరిక్ష పరిశోధనలకు ఇవి ఎంతో ఉపయోగకరమైన సాంకేతికతగా భావిస్తున్నారు.కానీ ఇందులో ఒక పెద్ద సవాలు ఉంది. ఒక త్రస్టర్‌ను నిర్మించడం ఒక విషయం అయితే, అది కోట్లాది అధిక శక్తి ప్లాస్మా పల్సెస్‌ను తట్టుకుని పనిచేయడం మరో పెద్ద సవాలు.ప్రతి పల్స్ సమయంలో తీవ్రమైన వేడి, అరిగిపోవడం, అంతర్గత ఒత్తిడి ఏర్పడుతుంది. దీంతో అనేక త్రస్టర్లు కొంతకాలానికే పనితీరు కోల్పోతాయి. అందుకే దీర్ఘకాలం పనిచేసే వ్యవస్థను అభివృద్ధి చేయడం ఈ రంగంలో అత్యంత క్లిష్టమైన సమస్యలలో ఒకటి.అదే సమస్యను గురు శంకర్ స్వయంగా సవాలుగా స్వీకరించారు. మైక్రోప్రొపల్షన్ అండ్ నానోటెక్నాలజీ ల్యాబొరేటరీలో పనిచేస్తూ ఆయన ఎన్నో రోజులు, రాత్రులు తన త్రస్టర్ రూపకల్పన, పరీక్షలు, మార్పులు, మళ్లీ నిర్మాణం కోసం కష్టపడ్డారు. అనేక ప్రయోగాలు విఫలమయ్యాయి. కొన్ని భాగాలు దెబ్బతిన్నాయి.డిజైన్లను మళ్లీ మళ్లీ మార్చాల్సి వచ్చింది. అయితే ప్రతి విఫలాన్ని ఒక పాఠంగా తీసుకుంటూ ఆయన ముందుకు సాగారు. కొద్దికొద్దిగా ఫలితాలు కనిపించడం ప్రారంభమైంది. మొదట త్రస్టర్ ఒక మిలియన్ పల్సెస్‌ను దాటింది. తర్వాత ఐదు మిలియన్లు.ఆ తర్వాత పది మిలియన్లు. చివరకు అది 15 మిలియన్లకుపైగా పల్సెస్‌తో విజయవంతంగా పనిచేసింది.ఈ ఘనత ఆయన పరిశోధనను ప్రపంచంలోనే అత్యంత ఆధునిక సూక్ష్మ ప్రొపల్షన్ పరిశోధనల సరసన నిలిపింది. ఈ విజయాన్ని జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీ కూడా మైక్రో ప్రొపల్షన్ రంగంలో ఒక విశిష్ట సాధనగా గుర్తించింది.ఈ కథలో అత్యంత ప్రేరణనిచ్చే విషయం ఏమిటంటే — ఈ ప్రయాణం ప్రారంభమైన స్థలం. గురు శంకర్ ఒక పెద్ద మెట్రో నగరానికి చెందినవారు కాదు. ధనిక కుటుంబం నుంచి వచ్చినవారు కాదు. ప్రముఖ పరిశోధనా కేంద్రాల మధ్య పెరిగినవారు కూడా కాదు. ఆయన విజయనగరం నుంచి వచ్చిన సాధారణ విద్యార్థి. అంతరిక్ష నౌకల కోసం అత్యాధునిక ప్లాస్మా ప్రొపల్షన్ వ్యవస్థలపై పనిచేస్తారని అక్కడ చాలా కొద్దిమంది మాత్రమే ఊహించి ఉంటారు.ఆయన ప్రయాణం ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది — ప్రతిభకు, కలలకు భౌగోళిక పరిమితులు ఉండవు. పెద్ద నగరంలో పుట్టాల్సిన అవసరం లేదు.ప్రత్యేక సౌకర్యాలు ఉన్న కుటుంబంలోనే పెరగాల్సిన అవసరం లేదు. ఆసక్తి, పట్టుదల, పెద్దగా కలలు కనే ధైర్యం ఉంటే అసాధ్యంగా అనిపించిన శిఖరాలను కూడా చేరుకోవచ్చు. ఈరోజు గురు శంకర్ చేస్తున్న పరిశోధనలు చిన్న ఉపగ్రహాల భవిష్యత్తును, అంతరిక్ష మిషన్ల సామర్థ్యాన్ని మార్చగలవు.యన అభివృద్ధి చేస్తున్న సాంకేతికత భవిష్యత్తులో ఉపగ్రహాలు అంతరిక్షంలో మరింత సమర్థంగా కదలడానికి, మిషన్ల జీవితకాలాన్ని పెంచడానికి, కొత్త తరహా అంతరిక్ష పరిశోధనలకు తోడ్పడవచ్చు. కానీ విజ్ఞానం, ఇంజినీరింగ్ విజయాలకంటే గొప్పది ఆయన కథ చెప్పే సందేశం. మానవ జ్ఞాన సరిహద్దుల వద్ద ఉన్న సమస్యలను పరిష్కరించాలని కలగన్న ఒక చిన్న పట్టణ విద్యార్థి కథ ఇది. ఆ కలను కష్టంతో నిజం చేసిన యువ శాస్త్రవేత్త ప్రయాణం ఇది.విజయనగరం వీధుల నుంచి అత్యాధునిక అంతరిక్ష ప్రొపల్షన్ పరిశోధనా ప్రయోగశాలల వరకు గురు శంకర్ దుప్పాడ చేసిన ప్రయాణం ఒక నిజాన్ని నిరూపిస్తోంది — కష్టపడి సాధించిన కలలు నిజంగానే నక్షత్రాలకంటే దూరం చేరగలవు.




info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

### ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ

# మైగ్రెంట్ రిసోర్స్ సెంటర్ (MRC)

### APNRT సొసైటీ 24/7 హెల్ప్‌లైన్ – మే 2026 అప్డేట్




ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) యొక్క 24/7 హెల్ప్‌లైన్ సంస్థకు ముఖచిత్రంలా పనిచేస్తూ, సంవత్సరానికి 365 రోజులు, 24 గంటలు నిరంతరం అందుబాటులో ఉంటుంది. ఈ హెల్ప్‌లైన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రవాసులు (NRTs) యొక్క సమస్యలను పరిష్కరించడం, వారి అవసరాలను తీర్చడం, అవసరమైనప్పుడు సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. సగటున ప్రతి నెల 2,500కు పైగా కాల్స్ అందుకుంటూ, CRM మరియు WhatsApp కాల్స్ సహా సేవలు అందిస్తోంది.

మే 2026 నెలలో, NRTల అవసరాలను తీర్చడానికి మొత్తం 2,272 కాల్స్ హెల్ప్‌లైన్ సిబ్బంది అటెండ్ చేశారు.

- **మొత్తం కాల్స్:** 2,530
- **ఇన్‌కమింగ్ కాల్స్:** 791
- **అవుట్‌బౌండ్ కాల్స్:** 1044
- **వాట్సాప్ కాల్స్:** 695

MRC ఫిర్యాదులు (Grievances) –ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) హెల్ప్‌లైన్ ద్వారా ప్రతి నెల సగటున 25కు పైగా ఫిర్యాదులు అందుతుంటాయి. ఈ ఫిర్యాదులు ప్రధానంగా ఇబ్బందుల్లో ఉన్న NRT మైగ్రెంట్స్, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విభాగాలు, ప్రజాప్రతినిధులు, జిల్లా పరిపాలన అధికారుల నుండి

వస్తాయి. “MRC Grievances” అనేది APNRTS అందించే ఉచిత సేవ. ఇది ఇబ్బందుల్లో ఉన్న మైగ్రెంట్స్ మరియు వారి కుటుంబాలకు సహాయం చేయడానికి రూపొందించబడింది.

పరిష్కార విధానం : ఫిర్యాదు స్వభావాన్ని బట్టి మైగ్రెంట్ ఉన్న దేశంలోని భారత రాయబార కార్యాలయానికి (Embassy of India) అధికారిక లేఖ/ఈమెయిల్ పంపబడుతుంది. కేసు వివరాలు తెలియజేసి, ప్రస్తుత పరిస్థితి తెలుసుకొని, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా వ్యక్తిని సురక్షితంగా భారతదేశానికి తిరిగి తీసుకురావడం (Repatriation) పై దృష్టి ఉంటుంది. ఏప్రిల్ 2026 నెలలో మొత్తం 36 వివిధ MRC ఫిర్యాదులు అందాయి. వాటి ప్రస్తుత స్థితి (status) ప్రకారం తగిన చర్యలు కొనసాగుతున్నాయి. MRC ఫిర్యాదు సేవలు విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు మైగ్రెంట్స్‌కు ఒక అత్యంత కీలక సహాయక వ్యవస్థగా నిలుస్తున్నాయి.

## MRC ఫిర్యాదులు వివరాలు - మే 2026:

| | |
|---|---|
| **స్వదేశానికి పంపించడం (Repatriation)** | **36** |
| **మృతదేహాల రవాణా** | **21** |

ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) విదేశాల్లో మరణించిన మైగ్రెంట్ల మృతదేహాలను లేదా అత్యంత తీవ్ర అనారోగ్యంతో ఉన్న స్ట్రెచర్‌పై ప్రయాణించాల్సిన రోగులను విమానాశ్రయం నుండి వారి స్వగ్రామం లేదా నివాస ప్రాంతానికి తరలించేందుకు ఉచిత అంబులెన్స్ సేవను అందిస్తోంది. ఈ సేవ ద్వారా బాధిత కుటుంబాలకు అత్యవసర సమయంలో సహాయం అందిస్తూ, మృతదేహాలను గౌరవప్రదంగా ఇంటికి చేర్చే బాధ్యతను సంస్థ తీసుకుంటోంది. మే 2026 నెలలో APNRTS మొత్తం 21 ఉచిత అంబులెన్స్ సేవలను అందించింది.




ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) అందిస్తున్న టెంపుల్ ట్రావెల్ సేవ ద్వారా విదేశాల్లో నివసించే తెలుగు ప్రవాసులు (NRTs) తమ సెలవుల్లో స్వదేశానికి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని పవిత్ర తీర్థక్షేత్రాలను దర్శించేందుకు ప్రత్యేక సహాయం అందించబడుతుంది. ఈ సేవలో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ 8 దేవాలయాలకు VIP దర్శనం సౌకర్యం మరియు వసతి ఏర్పాట్లు కల్పించబడుతున్నాయి. ఈ సేవ ద్వారా భక్తులు సౌకర్యవంతంగా మరియు ఆధ్యాత్మికంగా తమ యాత్రను పూర్తిచేసుకునేలా సహకారం అందుతోంది. ఏప్రిల్ 2026 నెలలో మొత్తం 561 మంది NRTలు మరియు వారి కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ దేవాలయాలలో, ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) సహా, దర్శనాలు పొందారు. ఈ విధంగా APNRTS టెంపుల్ ట్రావెల్ సేవ ప్రవాస తెలుగు ప్రజలకు ఆధ్యాత్మిక అనుభూతిని మరింత సులభతరం చేస్తోంది.

| Temple wise | Requests | Pilgrims |
|---|---|---|
| TTD | 89 | 270 |
| Srikalahasti | 0 | 0 |
| Kanipakam | 2 | 7 |
| Indrakeeladri | 3 | 9 |
| Srisailam | 0 | 0 |
| Annavaram | 3 | 12 |
| Simhachalam | 0 | 0 |
| **Total** | **97** | **298** |


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

APNRTS అందిస్తున్న టెంపుల్ ట్రావెల్ సేవల ద్వారా దర్శనం చేసుకున్న తెలుగు ప్రవాసులకు (NRTs), శ్రీ వేంకటేశ్వర స్వామివారి హుండీ నుండి తీసిన పవిత్ర నాణేలను స్వామివారి పాదాల వద్ద ఉంచి ఆశీర్వదించి అందజేయడం జరుగుతోంది. ఈ పవిత్ర నాణేలను మీ శుభకార్యాలు, ప్రత్యేక సందర్భాలు మరియు ఆధ్యాత్మిక వేడుకలను మరింత మంగళమయంగా మార్చేందుకు APNRTS ప్రత్యేకంగా అందిస్తోంది. వివాహాలు, గృహప్రవేశాలు, పుట్టినరోజులు, నామకరణాలు మరియు ఇతర శుభ సందర్భాలలో భక్తి భావంతో, దైవ ఆశీస్సులతో ఈ పవిత్ర నాణేలను బహుమతిగా అందించండి.

విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రవాసులు అత్యవసర పరిస్థితుల్లో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా లేదా సహాయం అవసరమైనా, దయచేసి క్రింది నంబర్లను సంప్రదించవలసిందిగా కోరుతున్నాము: 0863-2340678, 8500027678.




# మే నెలలో ఏపీ ఇన్వెస్ట్‌మెంట్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ సెల్

విదేశాల్లో నివసిస్తున్న ప్రవాస ఆంధ్రుల పెట్టుబడులు, ఆస్తుల భద్రతకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తున్న ఏపీ ఇన్వెస్ట్‌మెంట్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ సెల్ (APNRI Cell)కు మే నెలలో మొత్తం 19 ఫిర్యాదులు అందాయి.అందులో 11 మోసాలకు (Cheating) సంబంధించినవి కాగా, 5 ఆస్తి వివాదాలు, 2 వైవాహిక సమస్యలు, 1 ఇతర ఫిర్యాదు నమోదయ్యాయి.ఈ నెలలో సెల్‌కు 125 ఇన్‌కమింగ్ కాల్స్, 158 అవుట్‌గోయింగ్ కాల్స్, 123 వాట్సాప్ కాల్స్ వచ్చాయి. మొత్తంగా 406 కాల్స్ ద్వారా ప్రవాసాంధ్రులకు సేవలు అందించారు.అందిన 19 కేసుల్లో 18 కేసులు విచారణలో ఉండగా, ఒక కేసు పరిష్కారమైంది. అత్యధికంగా అమెరికా నుంచి 11 కేసులు నమోదు కాగా, మధ్యప్రాచ్య దేశాల నుంచి 3, యూకే, ఇటలీ, జాంబియా, స్వీడన్ మరియు భారత్ నుంచి ఒక్కో కేసు నమోదయ్యాయి. చర్యల్లో భాగంగా 16 కేసులను స్థానిక పోలీసులకు, 2 కేసులను సీఐడీ ఎన్ఆర్ఐ సెల్‌కు పంపించారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం



తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ పద్మశ్రీ స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, అభిమానులు, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరావతిలో జరిగిన మహానాడులో ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయనకు భారతరత్న ప్రకటించాలని తీర్మానం చేశారు. తెలుగు జాతికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని నేతలు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద హీరో Jr. NTR కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. అభిమానుల భారీ తరలివచ్చిన నేపథ్యంలో అక్కడ భావోద్వేగ వాతావరణం నెలకొంది.



తెలంగాణ ముఖ్యమంత్రి A. Revanth Reddy కూడా ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తూ, "ఎన్టీఆర్ అన్ని తెలుగు ప్రజల గర్వకారణం" అని పేర్కొన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ జయంతిని అధికారిక రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అలబామాలోని (యూఎస్ఏ) బర్మింగ్‌హామ్‌లో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం (Food Donation Drive) ద జమ్మీహేల్ మిషన్ ఆధ్వర్యంలో బర్మింగ్‌హామ్‌లోగల హోమ్‌లెస్ షెల్టర్‌లో నిర్వహించారు. 'పేదవారికి పట్టెడన్నం పెట్టాలి' అనే అన్నగారి ఆశయాన్ని కొనసాగిస్తూ, అవసరమైన వారికి భోజనం అందించడం ద్వారా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఆస్ట్రేలియాలో, ఖతార్‌లో, లండన్,సింగపూరు లోను ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.



# అరకు వ్యాలీ – ఆంధ్ర ఊటీ అందాల లోయ




ఆంధ్రప్రదేశ్‌లోని అత్యంత అందమైన పర్యాటక ప్రాంతాల్లో అరకు వ్యాలీ ఒకటి. విశాఖపట్నం నుంచి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఈ అద్భుతమైన కొండ ప్రాంతం ఈస్ట్రన్ ఘాట్ పర్వత శ్రేణుల మధ్య విస్తరించి ఉంది. ప్రకృతి సోయగాలు, చల్లని వాతావరణం, పచ్చని కొండలు, కాఫీ తోటలు, జలపాతాలు, గిరిజన సంస్కృతి—all కలిసిన అందాల లోయగా అరకు ప్రత్యేక గుర్తింపు పొందింది. అందుకే దీనిని “ఆంధ్ర ఊటీ” అని కూడా పిలుస్తారు. అరకు వ్యాలీ సముద్ర మట్టానికి సుమారు 900 నుండి 1400 మీటర్ల ఎత్తులో ఉండటంతో సంవత్సరం పొడవునా ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. ముఖ్యంగా అక్టోబర్ నుంచి మార్చి వరకు ఇక్కడి ప్రకృతి మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది. మేఘాలు కొండలను తాకుతూ వెళ్లే దృశ్యాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి.

అరకు వ్యాలీకి ప్రధాన ఆకర్షణ కాఫీ తోటలు. ఇక్కడ పండే అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి గుర్తింపు పొందింది. గిరిజన రైతులు ప్రకృతి సహజ పద్ధతుల్లో సాగు చేసే ఈ కాఫీకి ప్రత్యేక రుచి ఉంటుంది. కాఫీ తోటల మధ్య ప్రయాణించడం పర్యాటకులకు ప్రత్యేక అనుభూతిని ఇస్తుంది. అరకు పర్యటనలో బొర్రా గుహలు, కటికీ జలపాతం, పద్మాపురం గార్డెన్స్, గిరిజన మ్యూజియం, గాలికొండ వ్యూపాయింట్ వంటి ప్రాంతాలు ముఖ్య ఆకర్షణలుగా నిలుస్తాయి. బొర్రా గుహలు లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడిన సహజ శిలా గుహలు కాగా, కటికీ జలపాతం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుంది. అరకు వ్యాలీలో గిరిజన సంస్కృతి ప్రత్యేక ఆకర్షణ. స్థానిక గిరిజనుల సంప్రదాయ నృత్యాలు, జీవన విధానం, కళలు, హస్తకళలు పర్యాటకులను ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా “ధిమ్సా” నృత్యం అరకు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. విశాఖపట్నం నుంచి అరకు వరకు రైలు ప్రయాణం కూడా ఒక ప్రత్యేక అనుభవం. కొండల మధ్య సాగే ఈ ప్రయాణంలో అనేక టన్నెల్స్, వంతెనలు, లోయలు కనిపిస్తాయి. విస్టాడోమ్ ట్రైన్ ద్వారా ప్రయాణిస్తే ప్రకృతి అందాలను మరింత దగ్గరగా ఆస్వాదించవచ్చు. ప్రస్తుతం ప్రభుత్వం అరకు ప్రాంతంలో హెలీ టూరిజం, కారవాన్ టూరిజం, హోమ్ స్టేలు, ఎకో టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతోంది. ప్రకృతి అందాలు, ప్రశాంత వాతావరణం, గిరిజన సంప్రదాయాలు, పచ్చని ప్రకృతి కలిసిన అరకు వ్యాలీ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో ఒక మణిహారం లాంటిది. ఒక్కసారి వెళ్లిన వారు మళ్లీ వెళ్లాలనిపించే మాయ అరకు ప్రత్యేకత.

# కువైట్ దేశంలోని ముఖ్య చట్టాలు

## » విదేశాల్లో పనిచేసే భారతీయులు తెలుసుకోవాల్సిన విషయాలు






గల్ఫ్ దేశాల్లో ముఖ్యమైన దేశంగా ఉన్న Kuwait లో వేలాది మంది భారతీయులు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉద్యోగాలు చేస్తున్నారు. విదేశాలకు వెళ్లే ముందు అక్కడి చట్టాలు, నిబంధనలు తెలుసుకోవడం చాలా అవసరం. కువైట్‌లో చట్టాలను చాలా కఠినంగా అమలు చేస్తారు. అందువల్ల ప్రతి ఒక్కరూ స్థానిక నిబంధనలు పాటించడం అత్యంత ముఖ్యం.


ఉద్యోగ చట్టాలు (Labour Laws) : కువైట్‌లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వ చట్టాల ద్వారా కొన్ని హక్కులు కల్పించబడ్డాయి. ఉద్యోగ ఒప్పందం (Employment Contract) తప్పనిసరి, నిర్ణయించిన జీతం సమయానికి చెల్లించాలి,వారానికి ఒక రోజు సెలవు ఉండాలి, పని గంటలు సాధారణంగా 8 గంటలు,ఓవర్ టైమ్‌కు అదనపు వేతనం ఇవ్వాలి, పాస్‌పోర్ట్‌ను యజమాని వద్ద ఉంచడం చట్టవిరుద్ధం, ఉద్యోగ సమస్యలు ఉంటే Kuwait Ministry of Labour కు ఫిర్యాదు చేసే హక్కు ఉద్యోగులకు ఉంటుంది.

వీసా మరియు నివాస చట్టాలు,సామాజిక చట్టాలు, ట్రాఫిక్ చట్టాలు & మహిళల రక్షణ చట్టాలు

కువైట్‌లో చెల్లుబాటు అయ్యే Residency Permit (Iqama) తప్పనిసరి. వీసా గడువు ముగిసిన తర్వాత అక్రమంగా ఉండటం పెద్ద నేరంగా పరిగణిస్తారు. వీసా గడువు ముగిసే ముందు రీన్యువల్ చేయాలి.స్పాన్సర్ అనుమతి లేకుండా కొన్ని ఉద్యోగ మార్పులు చేయరాదు.అక్రమ నివాసానికి భారీ జరిమానాలు విధిస్తారు. కువైట్ ఒక ఇస్లామిక్ దేశం కావడంతో సామాజిక నియమాలు కఠినంగా ఉంటాయి.ప్రజా ప్రదేశాల్లో అసభ్య ప్రవర్తన నిషేధం.మద్యం సేవించడం, నిల్వ ఉంచడం చట్టవిరుద్ధం.సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని అవమానించే పోస్టులు పెడితే శిక్షలు ఉంటాయి.మతపరమైన భావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు చేయరాదు. కువైట్‌లో ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేస్తారు.డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం నిషేధం.వేగ పరిమితి మించితే భారీ ఫైన్లు.డ్రంక్ అండ్ డ్రైవ్‌కు కఠిన శిక్షలు.చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. మహిళలపై వేధింపులు, దుర్వినియోగం, బెదిరింపులపై కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయి. ఉద్యోగ స్థలాల్లో మహిళలకు భద్రత కల్పించేందుకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి.

భారతీయులు గుర్తుంచుకోవాల్సినవి : ఉద్యోగ ఒప్పందం చదివి మాత్రమే సంతకం చేయాలి. పాస్‌పోర్ట్, వీసా కాపీలు ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలి. ఎంబసీ ఫోన్ నంబర్లు సేవ్ చేసుకోవాలి. చట్టవిరుద్ధ పనులకు దూరంగా ఉండాలి. అత్యవసర పరిస్థితుల్లో Indian Embassy ని సంప్రదించాలి. కువైట్‌లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ అక్కడి చట్టాలను గౌరవించడం ప్రతి విదేశీ ఉద్యోగి బాధ్యత. స్థానిక నిబంధనలు పాటిస్తే సురక్షితంగా, గౌరవప్రదంగా జీవించవచ్చు. విదేశాలకు వెళ్లే ముందు ఆ దేశ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరం.

# ఆదికవి నన్నయ్య – తెలుగు సాహిత్యానికి ఆద్యుడు



తెలుగు భాషకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ భాషను సాహిత్య సంపదతో ప్రపంచానికి పరిచయం చేసిన అనేక మంది మహాకవులు, రచయితలు తెలుగు జాతికి గర్వకారణంగా నిలిచారు. వారి రచనలు కేవలం సాహిత్యమే కాకుండా సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయి.


తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుల్లో నన్నయ్య ప్రముఖుడు. తెలుగు భాషకు ఆద్య క విగా గుర్తింపు పొందిన ఆయనను “ఆదికవి” అని గౌరవంగా పిలుస్తారు.

తెలుగు సాహిత్యానికి శాస్త్రీయ పునాది వేసిన మహాకవి నన్నయ్య తెలుగు భాష వైభవాన్ని ప్రపంచానికి చాటారు. నన్నయ్య 11వ శతాబ్దంలో రాజమహేంద్రవరంలో జీవించారు. తూర్పు చాళుక్య రాజు రాజరాజ నరేంద్రుని ఆస్థాన కవిగా సేవలందించారు. సంస్కృతం, వ్యాకరణం, వేదాలు, శాస్త్రాల్లో అపార పాండిత్యం కలిగిన నన్నయ్య తెలుగు భాషను సాహిత్య స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు.

## మహాభారతాన్ని తెలుగులోకి అనువాదం

నన్నయ్య చేసిన అత్యంత గొప్ప కార్యం మహాభారతాన్ని తెలుగులోకి అనువదించడం. సంస్కృతంలో ఉన్న మహాభారతాన్ని తెలుగు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆయన ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వంలో కొంత భాగం తెలుగులో రచించారు. తరువాత ఈ మహాభారతాన్ని తిక్కన, ఎర్రప్రగడ పూర్తి చేశారు. వీరు ముగ్గురిని కలిపి “కవిత్రయం” అని పిలుస్తారు. నన్నయ్య రచనల్లో సంస్కృత ప్రభావం ఎక్కువగా కనిపించినప్పటికీ,





తెలుగు మాధుర్యాన్ని ఎంతో అందంగా వినిపించారు. ఆయన పద్యాల్లో గంభీరమైన శైలి, అలంకార సౌందర్యం,వ్యాకరణ శుద్ధి, భావ గాఢత ప్రత్యేకంగా కనిపిస్తాయి. తెలుగు భాషకు వ్యాకరణ పునాది వేసిన వ్యక్తిగా కూడా నన్నయ్యను గుర్తిస్తారు. "ఆంధ్ర శబ్ద చింతామణి" అనే వ్యాకరణ గ్రంథాన్ని రచించినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. అయితే ఆ గ్రంథం ప్రస్తుతం అందుబాటులో లేదు.

## తెలుగు సాహిత్యంపై ప్రభావం

నన్నయ్య తరువాత వచ్చిన అనేక మంది కవులు ఆయన శైలిని ఆదర్శంగా తీసుకున్నారు. తెలుగు భాషను కవిత్వానికి అనువైన గొప్ప భాషగా నిలబెట్టిన తొలి మహాకవి నన్నయ్యనే అని సాహిత్యవేత్తలు పేర్కొంటారు. ఆయన రచనలు కేవలం సాహిత్యం మాత్రమే కాదు... తెలుగు సంస్కృతి, భాషా వైభవం, భారతీయ విలువలను ప్రతిబింబించే మహోన్నత కృతులు. తెలుగు భాష ఉన్నంతకాలం ఆదికవి నన్నయ్య పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. తెలుగు సాహిత్యానికి పునాది వేసిన మహాకవిగా, తెలుగు భాషకు గౌరవాన్ని తీసుకొచ్చిన మహానుభావిగా నన్నయ్య తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించారు.

*అమలిన తారకాసముదయంబుల నెన్నను*
*సర్వవేదశాస్త్రముల నశేష పారము ముదంబునం పొందను*
*బుద్ధిబాహుని క్రమమున దుర్గమార్థ జలగౌరవ భారత*
*భారతీ సముద్రము*
*దరియంగ నీదను విధాతృనకైనను నేరంబోలునే||*

**భావార్థం:** ఆకాశంలో ఉన్న నక్షత్రాలన్నింటినీ లెక్కించడం ఎంత కష్టమో, అన్ని వేదాలు మరియు శాస్త్రాల అంతాన్ని తెలుసుకోవడం ఎంత దుర్లభమో, అలాగే మహాభారతం అనే జ్ఞాన సముద్రంలోని లోతైన భావాలన్నింటినీ పూర్తిగా గ్రహించడం బ్రహ్మదేవునికి కూడా సులభం కాదు.

*సారమతిన్ కవీంద్రులు ప్రసన్నకథా కలితార్థ యుక్తిలో*
*నారసి మేలునా నితరులక్షర రమ్యత నాదరింపనా||*

**భావార్థం:** గొప్ప కవులు కవిత్వంలో భావసారం, కథలోని అర్థం, ఆలోచనల లోతు వంటి అంశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. కేవలం పదాల అందం, శబ్దాల మాధుర్యం మాత్రమే ఉంటే దానిని గొప్ప కవిత్వంగా వారు భావించరు.


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# బక్రీద్ - త్యాగం మరియు భక్తికి ప్రతీక




ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం హజ్రత్ ఇబ్రహీం గారు దేవుని ఆజ్ఞను పాటించేందుకు తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడగా భగవంతుడు అతని భక్తికి మెచ్చి నీ భక్తిని పరీక్షించేందుకు అలా చెప్పాను నీవు ఒక జంతువును బలి ఇవ్వాలని సూచించిన సందర్భంలో త్యాగం, భక్తి, దానధర్మాలకు ప్రతీకగా Eid al-Adha"బక్రీద్"ను జరుపుకుంటారు. ఈ సంఘటనను గుర్తు చేసుకుంటూ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు సాధారణంగా బక్రీద్ పండుగను జరుపుకుంటారు. ఇది ముస్లింల ముఖ్యమైన పండుగల్లో ఒకటి ఈ రోజు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. కొత్త బట్టలు ధరిస్తారు. పేదలకు సహాయం చేస్తారు. కుటుంబ సభ్యులు, బంధువులతో ఆనందంగా గడుపుతారు. ఈ సంవత్సరం మే 28 వ తేదిన రెండు తెలుగు రాష్ట్రాలలోని ముస్లిం లు ఈ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

## రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి

రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని ప్రతి సంవత్సరం మే 7న భారతదేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. ఆయన గొప్ప కవి, రచయిత, తత్వవేత్త, సంగీతకారుడు మరియు విద్యావేత్తగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. 1861 మే 7న జన్మించిన ఠాగూర్, భారతదేశానికి తొలి నోబెల్ బహుమతి గ్రహీతగా చరిత్ర సృష్టించారు. ఆయన రచించిన "గీతాంజలి" కవితా సంపుటికి 1913లో సాహిత్య నోబెల్ పురస్కారం లభిం చింది.

భారత జాతీయ గీతం "జనగణమన" రచయిత కూడా రవీంద్రనాథ్ ఠాగూర్ గారే. ప్రకృతి, మానవత్వం, దేశభక్తి, ఆధ్యాత్మికత వంటి అంశాలు ఆయన రచనల్లో ప్రధానంగా కనిపిస్తాయి.ఠాగూర్ జయంతి సందర్భంగా సాహిత్య సభలు,కవితా పఠనాలు,సాంస్కృతిక కార్యక్రమాలు,విద్యాసంస్థల్లో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు. భారతీయ సాహిత్యానికి, సంస్కృతికి అపార సేవ చేసిన మహనీయుడిగా రవీంద్రనాథ్ ఠాగూర్ ఎప్పటికీ గుర్తుండిపోతారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.



# ఆంధ్రప్రదేశ్‌వాసులకు ఆపద్బాంధవిగా ఢిల్లీలోని ఏపీ భవన్




దేశ రాజకీయ శక్తికి ఢిల్లీ కేంద్రబిందువైతే అక్కడి ఆంధ్రప్రదేశ్ భవన్ క్రమంగా ఆంధ్రప్రదేశ్ ఉనికిని ప్రతిబింబించే ప్రధాన వేదికగా మారుతోంది. అధికార నిర్ణయాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, పార్లమెంట్ సమావేశాలు, జాతీయ స్థాయి చర్చలు అన్నిటికీ వేదిక ఢిల్లీ. అలాంటి రాజధానిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవన్ (AP Bhavan) ఒకప్పుడు కేవలం అతిథి గృహం మాత్రమే. మంత్రులు, ఎంపీలు, అధికారులు ఢిల్లీకి వస్తే దిగే స్థలం. మంచి ఆంధ్ర భోజనం దొరికే చోటు. అంతే. ఇది కేవలం రిసెప్షన్ కౌంటర్, కొన్ని అతిథి గదులు, అధికారిక భోజనశాల కలిగిన ప్రభుత్వ అతిథి గృహం మాత్రమే కాదు. కాలం మారింది. ఇది ఒక వ్యూహాత్మక సంస్థగా రూపాంతరం చెందుతోంది. ఇప్పుడు AP Bhavan పాత్ర కూడా మారిపోయింది. అది ఇక భోజనం పెట్టే భవనం మాత్రమే కాదు... ఆపదలో ఉన్న ఆంధ్రుల కోసం అండగా నిలిచే వ్యవస్థగా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రజల మధ్య పరిపాలనా వారధిగా, తెలుగు సంస్కృతికి కేంద్రంగా, అలాగే అవసర సమయంలో స్పందించే సంక్షోభ సహాయ వేదికగా ఎదుగుతోంది.

ప్రస్తుత కాలంలో పాలనను కేవలం ప్రకటనలతో కాకుండా ప్రజలకు అందుతున్న సేవల ఆధారంగా అంచనా వేస్తున్నారు. ఈరోజు రాజధాని ఢిల్లీలో నాలుగు లక్షలకుపైగా తెలుగు ప్రజలు నివసిస్తున్నారు. ఢిల్లీలో తెలుగు ప్రజల ఉనికి ఎంత విస్తృతంగా ఉందో ఈ సంఖ్యను బట్టి తెలుస్తోంది. ఇది సాధారణ వలస జనాభా కాదు, తమకంటూ విద్యాసంస్థలు, వృత్తిపరమైన నెట్‌వర్కులు, సామాజిక సంస్థలు, సాంస్కృతిక సంఘాలతో కూడిన ఒక బలమైన సమాజం. ఉద్యోగాలు, చదువులు, వ్యాపారాలు, వైద్యం, ప్రభుత్వ పనులు—ఎన్నో కారణాలతో తెలుగు వారు రాజధానిలో స్థిరపడ్డారు. అలాంటి వారికి AP Bhavan అంటే ఒక భరోసా. అక్కడ మాట్లాడే తెలుగు భాష ఓ సాంత్వన, అక్కడ అడుగు పెట్టగానే తెలుగు మాట వినిపిస్తుంది. ఆంధ్ర వంటకాల వాసన మన ఇంటి జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది ఢిల్లీ వంటి విశాలమైన, వ్యక్తిగత అనుబంధాలు తక్కువగా ఉండే నగరంలో ఏపీ భవన్ ఒక సొంత భావనను కలిగిస్తుంది. అది అధికారిక పత్రాల్లో నమోదు చేయలేని అనుభూతి


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

అయినప్పటికీ, అక్కడ అడుగు పెట్టిన ప్రతి తెలుగు వ్యక్తికి వెంటనే అర్థమవుతుంది. ఇది కేవలం వసతి కల్పించే స్థలం మాత్రమే కాదు; ఒక గుర్తింపును, ఒక అనుబంధాన్ని నిలబెట్టే కేంద్రం. “మన రాష్ట్రం మనతోనే ఉంది” అనే నమ్మకాన్ని ప్రతి పౌరుడిలో కలిగించే వేదికగా ఏపీ భవన్ నిలుస్తోంది.

## ప్రోటోకాల్ నిర్వహణ స్థాయి నుండి ప్రజలకు సేవలు అందించే సజీవ వ్యవస్థగా రూపాంతరం

1956లో స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ భవన్ (ఏపీ భవన్) మొదట్లో ఒక నిర్దిష్ట లక్ష్యంతో ఏర్పాటైంది. జాతీయ రాజధానికి వచ్చే మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులకు వసతి కల్పించడం, ప్రోటోకాల్ నిర్వహణ, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం చేయడం దీని ప్రధాన బాధ్యతలు. ఆ బాధ్యతలు ఇప్పటికీ ఎంతో కీలకమే. అయితే కాలక్రమేణా ఏపీ భవన్ పనిచేసే పనులు పూర్తిగా మారిపోయాయి. నేటి ఆంధ్రప్రదేశ్‌ను కేవలం భౌగోళిక సరిహద్దులతో మాత్రమే నిర్వచించలేం. రాష్ట్ర ప్రజలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించారు. హ్యూస్టన్‌లోని ఆసుపత్రుల్లో, కాలిఫోర్నియాలోని ఐటీ సంస్థల్లో, దుబాయ్ నిర్మాణ రంగంలో, ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాల్లో, లండన్ ఆర్థిక సంస్థల్లో తెలుగు ప్రతిభ తన ముద్ర వేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీలో ఒక రాష్ట్ర ఉనికి కేవలం ఆచారపరమైనదిగా ఉంచలేము. అది కార్యాచరణలో చురుకుగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా, అవసర సమయంలో స్పందించేలా, మానవీయంగా ఉండాలి. అదే దిశగా ఏపీ భవన్ క్రమంగా మారుతోంది. ప్రోటోకాల్ నిర్వహణకే పరిమితమైన భవనం నుంచి, ప్రజలకు సేవలు అందించే సజీవ వ్యవస్థగా నిశ్శబ్దంగా రూపాంతరం చెందుతోంది.

## ఎన్ఆర్ఐలకు ఆపద్బాంధవిగా

AP Bhavan అసలైన ప్రాముఖ్యత విదేశాల నుంచి వచ్చే ఆంధ్రప్రదేశ్ ఎన్ఆర్ఐలకు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఒక ఎన్ఆర్ఐ తన అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులను ఢిల్లీలోని ఆసుపత్రికి తీసుకొచ్చాడనుకోండి. మరొకరు పాస్‌పోర్ట్ లేదా ఇమ్మిగ్రేషన్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారనుకోండి. ఇంకొక విద్యార్థి వేధింపులకు గురై పోలీస్ సహాయం కోరుతున్నాడనుకోండి. అలాంటి సమయాల్లో వారికి వెబ్‌సైట్ కాదు... వెంటనే స్పందించే మనుషులు కావాలి. సరైన అధికారులతో మాట్లాడే ఒక నమ్మకమైన వ్యవస్థ కావాలి. అక్కడే AP Bhavan పాత్ర ప్రారంభమవుతుంది. అత్యవసర సమయంలో చాలాసార్లు పెద్ద పెద్ద నిర్ణయాలు అవసరం ఉండవు. సరైన అధికారికి చేసిన ఒక ఫోన్ కాల్ చాలు. ఫైల్ ముందుకు కదిలించే ఒక ఫాలోఅప్ చాలు. సమస్యను వదిలేయకుండా పట్టుదలగా నిలబడే ఒక కార్యాలయం చాలు.అలాంటి సందర్భాల్లో AP Bhavan ఒక సమన్వయ కేంద్రంగా పనిచేస్తోంది. ఇతర రాష్ట్ర భవనాలు, కేంద్ర ప్రభుత్వ విభాగాలు, పోలీస్, ఆసుపత్రులు, ఇమ్మిగ్రేషన్ కార్యాలయాలతో అనుసంధానం చేస్తూ బాధితులకు అండగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఎన్ఆర్ఐల పాత్ర ఎంతో కీలకం. ముఖ్యంగా NTR జిల్లా, విశాఖపట్నం, నెల్లూరు వంటి ప్రాంతాల నుంచి వేలాది మంది విదేశాల్లో స్థిరపడ్డారు. వారి పెట్టుబడులు, విదేశీ పంపకాల వల్ల విద్య, వైద్యం, రియల్ ఎస్టేట్, వ్యాపార రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఒక ఎన్ఆర్ఐకి ఢిల్లీ కేవలం దేశ రాజధాని మాత్రమే కాదు. విమానాశ్రయాలు, ఆసుపత్రులు, మంత్రిత్వ శాఖలు, పోలీస్ స్టేషన్లు, ఇమ్మిగ్రేషన్ కార్యాలయాలు, న్యాయపరమైన ప్రక్రియలు, అధికార యంత్రాంగపు అనిశ్చితులతో నిండిన ఒక క్లిష్టమైన వ్యవస్థ. అలాంటి పరిస్థితుల్లో కష్టాల్లో ఉన్న ప్రజలకు సాధారణ సమాచారం సరిపోదు. వారికి వేగవంతమైన సమన్వయం, నమ్మదగిన పరిచయాలు, నిరంతర ఫాలోఅప్ అవసరం. సమస్యను కేవలం నమోదు చేసి వదిలేసే కార్యాలయం కాదు, పరిష్కారం దిశగా ముందుకు నడిపించే వ్యవస్థ కావాలి. ఇక్కడే ఏపీ భవన్ పాత్ర అతిథి సత్కారం దాటుకుని నిజమైన పరిపాలనగా మారుతోంది. ఇతర రాష్ట్ర భవనాలు మరియు కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలతో ఏపీ భవన్‌కు ఉన్న అనుసంధాన వ్యవస్థ దాని కార్యాచరణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తోంది.

### ఉండడానికి గది... భరోసా ఇచ్చే వాతావరణం

ఏపీ భవన్ విస్తరిస్తున్న ఈ బాధ్యతలను సమర్థంగా నిర్వహించేందుకు దాని భౌతిక వసతులు కూడా కీలకంగా సహకరిస్తున్నాయి. గోదావరి, స్వర్ణముఖి బ్లాకుల్లో ఉన్న 46 అతిథి గదుల ద్వారా అధికారిక అతిథులకు సురక్షిత వసతి కల్పిస్తోంది. అయితే అంతకంటే ముఖ్యంగా, గుర్తింపు పొందిన టాక్సీ సేవలు మరియు తక్కువ ఖర్చుతో ఉండగల హోటళ్ల వివరాలను సిద్ధంగా ఉంచడం వంటి ఏర్పాట్లు ఉన్నాయి. ఇవి సాధారణ విషయాల్లా కనిపించినా, అత్యవసర పరిస్థితుల్లో ఎంతో కీలకంగా మారుతాయి. విదేశాల నుంచి అకస్మాత్తుగా వచ్చిన కుటుంబాలకు మొదట అవసరమయ్యేది సురక్షిత రవాణా, అందుబాటు ధరలో వసతి. అత్యవసర సహాయం అంటే కేవలం పోలీస్ స్టేషన్లు లేదా ఆసుపత్రులు మాత్రమే కాదు; ఒక తెలియని నగరంలో ఎక్కడ ఉండాలి, ఎలా సురక్షితంగా ప్రయాణించాలి, ఎవరిని సంప్రదించాలి, మోసపోకుండా ఎలా జాగ్రత్తపడాలి—ఇలాంటి ప్రాథమిక భరోసా కూడా అంతే ముఖ్యం.ఢిల్లీ వంటి నగరంలో మొదటి రాత్రి చాలాసార్లు అత్యంత కఠినంగా ఉంటుంది. "ఎక్కడ ఉండాలి? ఎవరిని సంప్రదించాలి?" అనే భయం ఉంటుంది. ఆ అనిశ్చితి, ఆందోళనలను తగ్గిస్తూ, అవసర సమయంలో ఒక ఆధారంలా నిలవడం ఏపీ భవన్ ప్రత్యేకతగా మారుతోంది.

### భవిష్యత్తులో మరింత విస్తరణ అవసరం

అయితే భవిష్యత్తులో ఏపీ భవన్ మరింత ప్రభావవంతంగా మారాలంటే, ప్రవాసాంధ్రులకు అందిస్తున్న సేవలను ఒక క్రమబద్ధమైన, స్పష్టమైన వ్యవస్థగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో ఇతర రాష్ట్రాలు మంచి మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నాయి. పంజాబ్ రాష్ట్రం ఎన్ఆర్ఐల ఆస్తి వివాదాలు, న్యాయపరమైన ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసింది. కేరళలోని NORKA మోడల్, ప్రవాస భారతీయుల సంక్షేమాన్ని వ్యవస్థీకృతంగా నిర్వహించడం ద్వారా ఎలా నమ్మకాన్ని, విశ్వసనీయతను పెంచవచ్చో చూపించింది. ఒడిశా రాష్ట్రం ఎన్ఆర్ఐలను తమ సాంస్కృతిక వారసత్వానికి రాయబారులుగా గుర్తించి, వారిని సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తోంది. ఇలాగే ఆంధ్రప్రదేశ్ కూడా తనదైన ప్రత్యేక విధానాన్ని రూపొందించే దిశగా కృషి చేస్తుంది. APNRTSతో సమన్వయ వ్యవస్థ, అలాగే భావోద్వేగ మరియు సాంస్కృతిక అనుబంధాలను బలోపేతం చేసే ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. ఎన్ఆర్ఐల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్, లీగల్ సపోర్ట్ సెల్, ఇన్వెస్ట్మెంట్ ఫెసిలిటేషన్ సెంటర్, APNRTSతో సమన్వయం వంటి సేవలు మరింత బలోపేతం కావాలి.

### కేవలం భవనం కాదు... ఒక భరోసా

ఏపీ భవన్ ప్రాముఖ్యత కేవలం ఒక ప్రతీకగా ఉండటంలో కాదు; నిరంతర సేవల ద్వారా ఆ ప్రతీకకు అర్థాన్ని ఇవ్వడంలో ఉంది. ఇది ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక సాంస్కృతిక రాయబార కేంద్రంగా, పరిపాలనా వారధిగా, అవసర సమయంలో ఆధారంగా నిలిచే విశ్వసనీయ సంస్థగా ఎదిగింది. అధికారిక స్థలమే అయినప్పటికీ ఆత్మీయతను కలిగించే వేదికగా నిలుస్తోంది. ఏపీ భవన్ అసలైన బలం దాని అందుబాటులో ఉండటంలో, బాధ్యతగా వ్యవహరించడంలో, చర్యల ద్వారా స్పందించడంలో ఉంది. ఈరోజు AP Bhavan కేవలం ఢిల్లీలోని ఒక ప్రభుత్వ భవనం కాదు. అది తెలుగు ప్రజల కోసం నిలిచే ఒక ఆధారం. అవసర సమయంలో "మేమున్నాం" అని చెప్పే ఒక అధికారిక చేయి. బిర్యానీ కోసం వెళ్లే స్థలం నుంచి... బ్లూ లైట్స్ మధ్య అత్యవసర సహాయం అందించే కేంద్రంగా మారిన AP Bhavan, ఇప్పుడు నిజంగా ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కి ఒక ప్రత్యేక శోభను చేకూరుస్తోంది.

Dr. Arja Srikanth,
Commissioner,
AP Bhavan,



# ప్రవాస భారతీయ అకాడమిక్ మరియు సైంటిఫిక్ సంపర్క్ (PRABHASS)

## » భారతీయ ప్రవాస మేధస్సును మాతృభూమితో అనుసంధానించే వేదిక

"ప్రవాస భారతీయ అకాడమిక్ అండ్ సైంటిఫిక్ సంపర్క్" కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ మేధావులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు నిపుణులను భారతదేశంతో మరింత దగ్గర చేయడానికి రూపొందించిన ఒక ముఖ్యమైన వేదిక. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం విదేశాల్లో ఉన్న భారతీయుల జ్ఞానం, అనుభవం, సాంకేతిక నైపుణ్యాలను మాతృభూమి అభివృద్ధికి వినియోగించడం. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో పనిచేస్తున్న భారతీయ మూలాల నిపుణులను భారత విద్యా మరియు పరిశోధనా వ్యవస్థతో అనుసంధానించడం ఈ కార్యక్రమం లక్ష్యం. "సంపర్క్" అంటే అనుసంధానం లేదా సంబంధ బంధం. ఈ కార్యక్రమం ద్వారా విదేశీ భారతీయులు తమ విజ్ఞానం, పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలను భారతీయ విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు మరియు సంస్థలతో పంచుకునే అవకాశం పొందుతున్నారు. ఇది కేవలం ఒక నెట్‌వర్కింగ్ కార్యక్రమం మాత్రమే కాదు. ప్రపంచ భారతీయ మేధస్సును దేశ అభివృద్ధి దిశగా సమీకరించే ఒక జాతీయ ప్రయత్నం.

PRABHASS
Pravasi Bharatiya Academic and Scientific Sampark
Integrating Indian Diaspora with the Motherland


### కార్యక్రమంలోని ప్రధాన లక్ష్యాలు

- విదేశీ భారతీయ శాస్త్రవేత్తలు మరియు భారతీయ సంస్థల మధ్య సహకారం పెంపొందించడం
- పరిశోధన, ఆవిష్కరణ, సాంకేతిక రంగాల్లో జ్ఞాన మార్పిడి
- భారత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి మార్గదర్శకత్వం అందించడం
- సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు మరియు అకాడమిక్ భాగస్వామ్యాలను ప్రోత్సహించడం
- స్టార్టప్‌లు, డీప్ టెక్, AI, బయోటెక్నాలజీ, అంతరిక్షం వంటి రంగాల్లో సహకారం పెంచడం

### భారత అభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్ర

ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులు విజ్ఞానం, వైద్యం, అంతరిక్షం, ఐటీ, ఆర్థిక రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. వారి అనుభవం మరియు ప్రపంచ స్థాయి పరిజ్ఞానం భారతదేశానికి అమూల్యమైన సంపదగా మారుతోంది. ఈ కార్యక్రమం ద్వారా "బ్రెయిన్ డ్రెయిన్" ను "బ్రెయిన్ గెయిన్"గా మార్చే ప్రయత్నం జరుగుతోంది. ఈ కార్యక్రమం కేవలం అకాడమిక్ సహకారానికే పరిమితం కాదు.ప్రవాస భారతీయుల్లో దేశంతో ఉన్న భావోద్వేగ బంధాన్ని మరింత బలోపేతం చేయడం కూడా దీని ముఖ్య ఉద్దేశ్యం.విదేశాల్లో ఉన్నప్పటికీ తమ జ్ఞానం, అనుభవం, ప్రతిభ ద్వారా భారతదేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలనే భావనను ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తోంది.

# ఆలోచనా శక్తి




ఆలోచన అనేది మానవునికి లభించిన అత్యంత శక్తివంతమైన వరాలలో ఒకటి. నీకొచ్చే ఆలోచనలన్నీ నీవు కోరుకుంటేనే వస్తున్నాయా? ఈ విషయం ఎప్పుడైనా ఆలోచించావా? మనకొచ్చే ప్రతి ఆలోచన కార్యరూపం దాలిస్తే మన పరిస్థితి ఏంటి?

రోజువారీ చిన్న నిర్ణయాల నుంచి ప్రపంచాన్ని మార్చిన గొప్ప ఆవిష్కరణల వరకు అన్నీ ఆలోచనల ఫలితమే కదా. ప్రతి చర్య, ఆవిష్కరణ, విజయం మరియు మార్పు మొదట ఒక ఆలోచనగా ప్రారంభమవుతుంది. అభిరుచిననుసరించి ఆలోచనలు కలుగుతాయి. ఆలోచనలకు కేంద్రం మనస్సు .

నిజానికి మనకు, ఏ ఆలోచనలు రావాలి అనేది మన చేతుల్లో ఉండదు. మన పరిసరాలు, పరిస్థితులు, వాతావరణం, వ్యక్తులు, ధనం ఒకటేమిటి మన ఆలోచనలకు అనేకమైనటువంటివి కారణాలు కావచ్చు. మానసిక స్థాయిలో కలిగే ఆలోచనలే శారీరిక ఆరోగ్యం పై ప్రభావం చూపిస్తాయి. మన ఆలోచనలే మన ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి.

ఆలోచనలే వాక్కుగా పరిణమిస్తాయి. ఆలోచనలే కార్యాచరణకు దారి తీస్తుంది. ఆలోచనలే బంధాలకు, బాంధవ్యాలకు, వైషమ్యాలకు, వినాశనానికి దారి తీస్తాయి. ప్రశాంతమైన మనస్సుకు కలిగేవి మంచి ఆలోచనలు. మంచి వారికి మంచి ఆలోచనలు, చెడ్డ వారికి చెడ్డ ఆలోచనలు సహజమే కదా. కామ, క్రోధ, లోభ... ఉన్నాయి కదా అరిషడ్వార్గాలు, వీటితో మలినమైన



మనస్సుకు కలిగేవి చెడ్డ ఆలోచనలు. ఏ ఆలోచలు మంచివి, ఏ ఆలోచనలు చెడ్డవి అనే విషయంలో ఎవరి విచక్షణను వారు ఉపయో గించవలసి ఉంటుంది. ఏ ఆలోచన, తద్వారా చేసే చర్య కారణంగా ఇతరులకు, తనకు ఇబ్బంది కలుగకుండా ఉంటుందో అది మంచి ఆలోచనగా భావించవచ్చు.

"చంద్రమా మానసో జాతః " చంద్రుడు మనః కారకుడు. అమావాస్య మొదలుకొని పౌర్ణమి, ఆ తరువాత మళ్ళీ అమావాస్య వచ్చే వరకు చంద్ర కళలు గమనిస్తే ఏ ఒక్క రోజు ఒకే విధంగా ఉండే అవకాశం లేదు. అలాగే మన ఆలోచనలు కూడా నిలకడగా ఉండవు. సరైన ఆహరం, విశ్రాంతి, మనసుకు ఉల్లాసం కలిగించే దృశ్యాలను చూడడం, మంచి సంగీతం వినడం, మంచి వ్యక్తులను కలవడం, దేవాలయాలను సందర్శించడం వీటి ద్వారా మన ఆలోచనలను మంచి వైపు మళ్లించవచ్చు. ధ్యానం, ఆత్మపరిశీలన, సద్గ్రంథ పఠనం మరియు మంచి పనుల అభ్యాసం ద్వారా మనం మంచి ఆలోచనలను పెంపొందించుకోవచ్చు.

ఆలోచనలే అభిప్రాయాలుగా పరిణమిస్తాయి. అభిప్రాయాలే మన ప్రవర్తనను, ఇతరుల పట్ల మనం వ్యవహరించే తీరును నిర్దేశిస్తాయి. ఈ అభిప్రాయాలతోనే మన జీవితం ముడిపడి ఉంది. ఇతరులతో సంబంధాలు, ఒకడు మంచివాడు, ఒకడు చెడ్డవాడు, అతను మిత్రుడు, ఇతను శత్రువు వీటన్నిటికీ కారణం వారిపట్ల మనకున్న అభిప్రాయాలే. సంసారం ఒక చదరంగం అనే నానుడి విన్నారా? సంసారమంటే ఇతరుల పట్ల మనకున్న అభిప్రాయాలే. అందరిలోనూ చెడును విస్మరించి మంచిని చూసే లక్షణాన్ని అలవరచుకుంటే సంసారం సుఖవంతమవుతుంది. లేదంటే నరకప్రాయమవుతుంది. మంచి ఆలోచనలతో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత మరియు పట్టుదల పెరుగుతుంది. అన్య ఆలోచనలు భయం, సందేహం మరియు పరిమితులను సృష్టిస్తాయి. అందుకే మన ఆలోచనలను సరైన దిశలో నడిపించడం చాలా ముఖ్యమైనది. తమ సామర్థ్యాలపై నమ్మకం ఉన్న వ్యక్తులు లక్ష్యాలను సాధించడానికి ఎక్కువగా కృషి చేస్తారు, అడ్డంకులను అధిగమిస్తారు మరియు కష్టాల మధ్య కూడా ముందుకు సాగుతారు. విజయవంతమైన వ్యక్తులు తమ విజయానికి ప్రతిభతో పాటు సానుకూల ఆలోచనా విధానం కూడా ప్రధాన కారణంగా చెబుతారు. మనసుకు కలిగే ప్రతికూల ఆలోచనలు, పక్షపాత భావాలు మరియు హానికరమైన పనులకు దారితీయవచ్చు. కాబట్టి మన ఆలోచనా వి ధానాన్ని పరిశీలించడం, సానుకూలంగా మార్చుకోవడం అవసరం. మంచి ఆలోచనలు కలిగి ఉండటం అనేది వ్యక్తిగత అభివృద్ధికి పునాది. అది మన జీవితాన్నిసంపూర్ణంగా తీర్చి దిద్దగలదు. మన భవిష్యత్తు, మనకు కలిగే ఆలోచనల పైనే ఆధారపడి ఉంది.

# AP NRI Cell సత్వర స్పందనతో న్యాయం దిశగా అడుగులు

## » రూ.72 లక్షల రియల్ ఎస్టేట్ మోసం కేసులో ప్రవాసాంధ్రుడి ఫిర్యాదుపై FIR నమోదు

అమెరికాలో నివసిస్తున్న ప్రవాసాంధ్రుడు శ్రీ ప్రసాద్ నల్లపాటి. ఆయన తన స్వగ్రామ సందర్శన సమయంలో జరిగిన రియల్ ఎస్టేట్ పెట్టుబడి వ్యవహారంలో మోసపోయినట్లు AP NRI Cell ను ఆశ్రయించారు. ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం, రియల్ ఎస్టేట్ వ్యాపార ప్రతినిధులుగా పరిచయం చేసుకున్న కొందరు వ్యక్తులు భూమి పెట్టుబడులు, బ్యాంకు రుణం మరియు అధిక లాభాల హామీలతో ఆయన నమ్మకాన్ని పొందారు. పెట్టుబడి ప్రక్రియలో భాగంగా పలు పత్రాలు, వ్యక్తిగత వివరాలు, చెక్కులు సేకరించడమే కాకుండా కమిషన్, ప్రాసెసింగ్ ఫీజులు, అడ్వాన్స్ చెల్లింపుల పేరిట సుమారు రూ.72 లక్షలు వసూలు చేసినట్లు ఆరోపించారు. అనంతరం అందించిన పలు పత్రాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించిన ఫిర్యాదుదారు AP NRI Cell ను సంప్రదించారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే AP NRI Cell సంబంధిత పోలీసు అధికారులతో సమన్వయం చేసి కేసు విచారణకు అవసరమైన సహకారం అందించింది. విచారణలో మోసం, ఆర్థిక దోపిడీ, బెదిరింపులు మరియు ఇతర తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి రావడంతో, ఫిర్యాదు మరియు ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా Cr.No.42/2026 కింద FIR నమోదు చేయబడింది. ఈ కేసు AP NRI Cell ప్రవాస భారతీయుల హక్కుల పరిరక్షణలో పోషిస్తున్న కీలక పాత్రను మరోసారి స్పష్టం చేసింది. విదేశాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ వాసులు ఆస్తి వివాదాలు, మోసాలు, ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర సమస్యలు ఎదుర్కొన్నప్పుడు AP NRI Cell ద్వారా తగిన సహాయం పొందవచ్చు.



"విదేశాల్లో ఉన్నా... నా సమస్యపై స్పందించిన AP NRI Cell కు నేను కృతజ్ఞుడిని. వారి జోక్యంతో నా ఫిర్యాదు అధికారుల దృష్టికి వెళ్లి న్యాయ ప్రక్రియ ప్రారంభమైంది."

**- శ్రీ ప్రసాద్ నల్లపాటి, USA**


info@apnrts.com
www.apnrts.ap.gov.in
/APNRTSOCIETY
/APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్
+91 863 2340678
+91 85000 27678

# ఆంధ్ర ఆవకాయ



తెలుగు వారి వంటింటి సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది ఆంధ్ర ఆవకాయ. మామిడి కాయలు, ఆవాల పొడి, కారం, నూనె, ఉప్పు కలయికతో తయారయ్యే ఈ పచ్చడి ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికి ఇష్టమైన పచ్చడి. "ఆవకాయ" అనే పేరు వినగానే నోటిలో నీళ్లు ఊరడం సహజం. వేసవి కాలంలో కొత్త మామిడి కాయలు మార్కెట్‌లోకి రావడంతో ప్రతి ఇంట్లో ఆవకాయ తయారీ సందడి ప్రారంభమవుతుంది. పెద్ద పెద్ద జాడీల్లో తయారు చేసే ఈ ఆంధ్ర ఆవకాయ ప్రత్యేకత దాని ఘాటు రుచి. మంచి కారం, ఆవాల సువాసన, నువ్వుల నూనె కలిసినప్పుడు వచ్చే రుచి అన్నం, నెయ్యితో తింటే మరింత అద్భుతంగా ఉంటుంది. విదేశాల్లో ఉన్న తెలుగు వారు కూడా ఆవకాయను ప్రత్యేకంగా తీసుకెళ్లడం లేదా ఇంటి నుంచి పంపించుకోవడం చూస్తుంటాం.

ప్రాంతానుసారం ఆవకాయ రుచిలో స్వల్ప మార్పులు కనిపిస్తాయి. గుంటూరు కారం ఘాటు, గోదావరి ప్రాంతం నూనె రుచి, రాయలసీమ మసాలా అన్ని కలిసి ఆంధ్ర ఆవకాయకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి. ఆవకాయ కేవలం రుచికరమైన పచ్చడే కాదు, కుటుంబ బంధాలను గుర్తు చేసే ఒక మధుర జ్ఞాపకం కూడా. అమ్మ చేతి ఆవకాయ రుచి జీవితాంతం మరువలేనిది అని చాలా మంది భావిస్తారు. ఈరోజుల్లో ఆంధ్ర ఆవకాయ దేశ విదేశాల్లో ఆన్‌లైన్ ద్వారా కూడా అందుబాటులోకి వచ్చింది. అయినా ఇంట్లో సంప్రదాయ పద్ధతిలో తయారయ్యే ఆవకాయకు ఉండే రుచి, ఆత్మీయత మాత్రం ప్రత్యేకమే.

## విద్యార్థుల కొరకు ప్రయోజనాలు: (ప్రీమియం Rs.218/- ఒక సంవత్సరానికి) (వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)

### ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ.10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు

### ప్రమాదం వలన సంభవించే గాయాల వల్ల అస్వస్థతకు గురైతే

- ప్రమాదం వలన సంభవించే గాయాలకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు
- **ప్రమాదంకు గురై చదువు కొనసాగించడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు**

"

**కావాల్సిన పత్రాలు/ డాక్యుమెంట్స్ (ఉద్యోగులు, వలస కార్మికులు మరియు విద్యార్థుల కొరకు):**

- పాస్‌పోర్ట్ ఫ్రంట్ పేజి
- పాస్‌పోర్ట్ బ్యాక్ పేజి
- ఫారిన్ రెసిడెన్స్ ప్రూఫ్ (వీసా లేదా సివిల్ ఐడీ లేదా అకామా లేదా ఆఫర్ లెటర్)

24/7


మరిన్ని వివరాలకు
APNRTS 24/7 హెల్ప్ లైన్ నెంబర్
**+91 863 2340678**

వాట్సాప్ నెంబర్
**+91 8500027678**

insurance@apnrts.com ను సంప్రదించగలరు

"

**ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి మరియు భద్రతలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, APNRT సొసైటీ ద్వారా "ప్రవాసాంధ్ర భరోసా బీమా" పథకాన్ని అందిస్తోంది.**



apnrts.ap.gov.in | /APNRTS | /APNRTSOfficial

## ఈ బీమా పొందాలంటే

18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన, ఉద్యోగులు, వలస కార్మికులు 3 సంవత్సరాలకు కేవలం రూ. 590/-లు మరియు విద్యార్థులు ఒక (01) సంవత్సరానికి కేవలం రూ.218/-లు చెల్లించి ఈ బీమా పొందవచ్చు

## ఉద్యోగులు, వలస కార్మికుల కొరకు ప్రయోజనాలు: (ప్రీమియం Rs.590/- 3 సంవత్సరాలకు) (వయస్సు 18 నుండి 60 సంవత్సరాల మధ్య)

### ప్రమాదంలో మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన

- **బీమా చేయబడిన వ్యక్తి ప్రమాదం వలన మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం**
- ప్రమాదం వలన మరణించిన వారి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించడానికి లేదా అంగవైకల్యం కలిగిన వ్యక్తి స్వదేశానికి వచ్చేందుకు ఒక సహాయకునితో పాటు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు
- **ప్రమాదం వలన మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం కలిగిన వారి కుటుంబ సభ్యులకు ఆసుపత్రి ఖర్చుల క్రింద బీమా కాలపరిమితి వరకు సంవత్సరానికి రూ. 50 వేల వరకు చెల్లింపు**




### కంపెనీ యాజమాన్యంతో న్యాయపరమైన సమస్యలకు

ఉద్యోగ సమయంలో కంపెనీ యాజమాన్యంతో ఏదైనా సమస్యలు తలెత్తినట్లైతే, ఆ సమస్యల పరిష్కారానికి అయ్యే **న్యాయ పరిష్కార ఖర్చుల క్రింద రూ.45 వేల వరకు చెల్లింపు**

### ప్రమాదం వలన సంభవించే గాయాలు / అస్వస్థతకు గురైతే

- **ప్రమాదం వలన సంభవించే గాయాలు/ అస్వస్థత చికిత్సకు అయ్యే ఆసుపత్రి ఖర్చుల క్రింద లక్ష రూపాయల వరకు చెల్లింపు**
- ప్రమాదం/అస్వస్థతకు గురై ఉద్యోగం చేయడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే ఆ వ్యక్తికి, ఒక సహాయకునికి స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు


### మహిళా ఉద్యోగులకు

బీమా చేయబడిన మహిళా ప్రవాసాంధ్రులు (ఉద్యోగులు) **బీమా కాలపరిమితిలో సాధారణ ప్రసూతి ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 35 వేల** వరకు లేదా **సిజేరియన్ ఆపరేషన్ ఆసుపత్రి ఖర్చుల క్రింద రూ. 50 వేల** వరకు చెల్లింపు




info@apnrts.com | www.apnrts.ap.gov.in | /APNRTSOCIETY | /APNRTSOfficial | 24/7 APNRTS హెల్ప్ లైన్ | +91 863 2340678 | +91 85000 27678


NRT
శుభ కార్యాలకు
॥ శ్రీవారి పవిత్ర నాణేలు ॥
APNRTS శ్రీ వారి హుండీ నుంచి వచ్చిన పవిత్ర నాణేలను ప్రవాసాంధ్రులకు అందిస్తోంది.
ఈరోజే పవిత్ర నాణేలను కొనుగోలు చేసి మీ శుభ సందర్భాల్లో ఉపయోగించండి.
శిశు జననం । విద్య । వివాహాలు । నూతన వ్యాపారం । గృహప్రవేశం
కిట్లు
రూ. 1000
రూ. 2000
పవిత్ర నాణేలను తిరుమల లేదా APNRTS ఆఫీస్ (తాడేపల్లి)లో పొందవచ్చు.
24/7 హెల్ప్ లైన్
ఇప్పుడే APNRTSలో నమోదు చేసుకోండి. మరిన్ని వివరాలకు సంప్రదించండి
+91 8632340678
+91 8500027678
support@apnrts.com
www.apnrts.ap.gov.in


AP NRIs
మీ స్థానిక సమాచారాన్ని, అనుభవాలను
ప్రపంచ తెలుగు వారితో పంచుకోండి
N₹T
AP Non Resident Telugu Society
మీ ప్రాంతంలోని
తెలుగు సంఘాల కార్యక్రమాలు
సామాజిక & సాంస్కృతిక విశేషాలు
ఉద్యోగ అవకాశాలు
పర్యాటక ఆకర్షణలు
మీరు నివసిస్తున్న దేశంలోని విధివిధానాలు
Connect
Share
Inspire
APNRTS
E-MAGAZINE
వివరాలను APNRTS కి
Mail ద్వారా పంపండి
మీ సమాచారం ప్రపంచ తెలుగు వారికి చేరేలా
APNRTS E-Magazineలో మీ పేరు, ఫొటోతో ప్రచురించబడతాయి.
+91 8632340678 +91 8500027678 info@apnrts.com www.apnrts.ap.gov.in


N₹T
AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్రులకు
ప్రముఖ దేవాలయాల్లో
ప్రత్యేక దర్శనాల ఏర్పాటు
ఆంధ్రప్రదేశ్‌లోని ఈ 8 ప్రసిద్ధ దేవాలయాల దర్శన సేవలను
APNRTS ద్వారా ముందుగానే బుక్ చేసుకోవచ్చు
తిరుపతి
అన్నవరం
విజయవాడ కనకదుర్గ
ద్వారకా తిరుమల
శ్రీశైలం
కాణిపాకం వినాయక
శ్రీకాళహస్తి
సింహాచలం
ఇప్పుడే APNRTSలో
రిజిస్టర్ చేసుకోండి, మరిన్ని
వివరాలకు సంప్రదించండి
+91 8632340678
+91 8500027678
support@apnrts.com
www.apnrts.ap.gov.in



NRT
AP Non Resident Telugu Society
ప్రవాసాంధ్రుల సంక్షేమమే
APNRTS లక్ష్యం
ఉచిత సభ్యత్వంతో పొందే సేవలు
ప్రవాసాంధ్ర భరోసా బీమా
ఇంపోర్ట్ & ఎక్స్‌పోర్ట్ గైడెన్స్
పుణ్యక్షేత్రాల్లో VIP దర్శనాలు
ఇండియాకు తిరిగి రావడానికి సహాయం
ఉచిత అంబులెన్స్ సేవలు, ఇతర సేవలు
QR స్కాన్ చేసి ఫ్రీ మెంబెర్ షిప్ పొందండి.
24/7
పూర్తి సమాచారం కోసం మా హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించగలరు.
+91 8632340678 | +91 8500027678 | support@apnrts.com | www.apnrts.ap.gov.in





Powered by NamastheAndhra.com